క్లుప్తంగా

## ఓటుహక్కు వినియోగించుకోవాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధర్మపురి: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో మెప్మా, ఆర్పీల తో ఇంటింటికి తిరుగుతూ ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రలోభాలకు గురికాకుండా ఓటును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గంగాధర్, శానిటేరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, మెప్మా టీఎంసీ జలేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## బీజేపీలో రైతు ఐక్య వేదిక జిల్లా నాయకుడి చేరిక


ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరిన శ్రీనివాస్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రానికి చెందిన జిల్లా రైతు ఐక్యవేదిక కన్వీనర్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, రైతు నాయకుడు గుజ్జుల నర్సరెడ్డి బుధవారం నిజామాబాద్‌లో ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మేడే రోజున అన్ని వర్గాలు బంద్ పాటించాలి


వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నేతలు

జగిత్యాలటౌన్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడే రోజున అన్ని వర్గాలు బంద్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ సహాయ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. మే 1న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, దుకాణాలు, కార్మికులు పనిచేసే ప్రాంతాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కార్మిక శాఖ అధికారులను ఆదేశించాలిసిందిగా లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెన్న సురేశ్, కిరణ్‌కుమార్, కోరుకంటి శ్రీనివాస్, ఎండీ అతిక్ పాల్గొన్నారు.

## నల్ల నువ్వుపంటతో రైతులకు అధిక దిగుబడి

మల్లాపూర్: ఆరుగాలం కష్టించి పండించిన నువ్వు పంటను ఆశించే కాయ తొలుచుపురుగును తట్టుకునే నల్ల నువ్వు రకం సాగుతో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. మండలంలోని నడికుడలో వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి బుధవారం నల్ల నువ్వు పంటను పరిశీలించి మాట్లాడారు. ప్రొ.జయశంకర్ విశ్వవిద్యాలయం నుంచి తెచ్చుకున్న నల్ల నువ్వు రకం(జేసీఎస్ 3287) విత్తనాలతో సాగు చేసిన పంట 90–95 రోజుల్లో కోతకు వస్తుందన్నారు. ఈ నల్ల నువ్వుల్లో నూనె శాతం అధికంగా ఉంటుందని, కాయ తొలుచుపురుగును తట్టుకోవడం వల్ల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు అప్పం పోతరెడ్డి, మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ డే


ఆరవెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

పెగడపల్లి: మండలంలోని బతికపల్లి 5, ఆరవెల్లి 1వ, అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. పిల్లల శారీరక, మేధో వికాసం, భాష నేర్చుకునే రీతులు, బడికి సంసిద్ధత వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పిస్తూ వారి పిల్లల అభివృద్ధి పరిధిలోని అంశాలను ఎంతవరకు చేరుకోగలిగారు అని వివరిస్తూ అభివృద్ధి కార్డులను తల్లులకు అందించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన పలు అంశాలు తల్లులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సత్య, సౌజన్య పాల్గొన్నారు.

# సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు


బీర్‌పూర్ కళాశాలలో టాపర్స్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సారంగాపూర్: ఇంటర్ ఫలితాల్లో సారంగాపూర్, బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు. సారంగాపూర్ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఫలితాల్లో మొత్తం 73 మంది విద్యార్థులకు గాను 71 మంది విద్యారుథలు పరీక్షలు రాయగా 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (97.18 శాతం ఉత్తీర్ణత) సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 67 మందది విద్యార్థులకు గాను 63 మంది పరీక్షలు రాయగా 47 మంది (74.60 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 125 మంది విద్యార్థులకు 107 మంది ఉత్తీర్ణత (87శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 89 మంది విద్యార్థులకు గాను 40 మంది (45శాతం) ఉత్తీర్ణత సాధించారు.

**కథలాపూర్ లో తగ్గిన ఉత్తీర్ణత.**

కథలాపూర్: బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గడంతో నిరాశ పరిచారు. ఇంటర్ ఫస్టీయర్‌లో 157 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 17 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండీయర్‌లో 120 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 37 మంది ఉత్తీర్ణులయ్యారు.

గొల్లపల్లి: గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపల్లి కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. సీఈసీ సెకండ్ ఇయర్‌లో ఇండ్ల పావని 1000 మార్కులకు గాను 915 మార్కులు సాధించి సత్తా చాటింది.

ధర్మపురి : ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. మండలంలోని మగ్గిడి మోడల్ స్కూలులో మొదటి సంవత్సరం 123 మందికి 110 మంది పాస్ ద్వితీయ సంవత్సరంలో 122 మందికి 105 మంది ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా మైనార్టీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం 47 మందికి 45 మంది, ద్వితీయ సంవత్సరంలో 34 మందికి 34 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 98 మందికి 33 మంది పాస్, ద్వితీయ సంవత్సరంలో 107 మందికి 76 మంది ఉత్తీర్ణులయ్యారు.

**మల్లాపూర్ మండలంలో..**

మల్లాపూర్ : ఇంటర్ ఫలితాల్లో సెకండీయర్ ఎంపీసీలో మల్లాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎ.శ్రీజ (959/1000) మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్‌గా నిలిచింది. మోడల్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. ఫస్టీయర్ ఫలితాల్లో 87.30శాతం, సెకండియర్ ఫలితాల్లో 93.50 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టీయర్‌లో 119మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 87.30 శాతంతో 104మంది ఉత్తీర్ణులయ్యారని, సెకండీయర్‌లో 109మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 93.50శాతంతో 102మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండీ.అలీమొద్దీన్ తెలిపారు.

మల్లాపూర్ ప్రభుత్వ కళాశాల నుంచి ఫస్టీయర్‌లో 73మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 68.6 శాతంతో 48మంది ఉత్తీర్ణులయ్యారని, సెకండీయర్ లో 126మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 89.6శాతంతో 112మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ ఎండీ.కాలిక్ తెలిపారు.

**కోరుట్లలో..**

కోరుట్లటౌన్: ఇంటర్ పలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు.మొత్తం 194 మంది విద్యార్థులకు గాను 124 మంది, ఫస్టియర్‌లో 268 మందికి 126 మంది పాసయ్యారన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ 64 శాతం, సెకండ్ ఇయర్ 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సంజీవ్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలల సత్తా



ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో పట్నం వర్షిత్ 467/470, సిద్ధార్థ్ 467, కృష్ణవేణి 467, లహరిక 467, నిషిత 467, భార్గవి 467, అంకితస్వాయి 466, బైపీసీలో హర్షిత 437/440, తబుస్సుమ్ 436, సీఈసీలో శివచరణ్ 490/500, అన్నం 489, సెకండర్ ఇయర్ ఎంపీసీలో అన్విత 990/1000, కీర్తిరెడ్డి 988, మేహెక్ 988, రవి 987, కదారి రమ్య 987, సమన్విత 987, అఖిల 987, గాయత్రి 986, లావణ్య 986, బైపీసీలో కొమురవెల్లి సాత్విని 979/1000, సీఈసీ విభాగంలో నజర్ 977/1000 సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

కోరుట్ల: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు.

**పీఆర్‌బీఎం కళాశాల విద్యార్థులు**


కార్తికేయ

ఇంటర్ ఫలితాల్లో పీఆర్ బీఎం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డీ.కార్తికేయ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందాడు. బైపీసీలో కుబా అంజలి 434 మార్కులు, సీఈసీ విభాగంలో వి. మధులిక 482 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఇందూరి రిషిత 984 మార్కులు, బైపీసీ విభాగంలో ఇరాఫాన్ నవీద్ 970 మార్కులు,సీఈసీ విభాగంలో అతనా 970 మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

**మాస్ట్రో కళాశాల విద్యార్థులు..**


సుహానా

పట్టణానికి చెందిన మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ విభాగంలో సైస్తా సుహైన్ 437 మార్కులు,గుండవేణి శుశ్మశ్రీ 437 మార్కులు, సాధించారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో సంకోజు నిహారిక, సాతి శ్రీతారెడ్డి,వాసాల వైష్ణవి 466 మార్కులు సాధించారు.సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో ఎరవేణి శృతి 488 మార్కులు,జోగ మహా లక్ష్మీ 486 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో ఎలిశెట్టి శ్రీనిధి 991 మార్కులు, చేపూరి శ్రీవల్లి 990 మార్కులు, బైపీసీ విభాగంలో తస్లీం 986 మార్కులు, మారుపాక అక్షర 981 మార్కులు, సీఈసీ విభాగంలో అడ్ల హిందూ 1000 మార్కులకు 973 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటారని కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ తెలిపారు.

**శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ**


శ్రీనిధి

శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో మొహమ్మద్ అస్లాం 467 మార్కులు, బైపీసీ విభాగంలో బండి శ్రీ శరణ్య 425 మార్కులు, సీఈసీ విభాగంలో ఆర్. సాయి కుమార్ 482 మార్కులు, ఎంఈసీ విభాగంలో చిలుక హర్షిణి 483 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో చాడ అక్షయ 984 మార్కులు, శివరాత్రి సంధ్య 980 మార్కులు, దివ్వసి సంజీవ్ 979 మార్కులు సాధించారు. బైపీసీలో ముసిపట్ల శ్రీనిధి 991 మార్కులు, సీఈసీ విభాగంలో పి. సుష్మిత 975 మార్కులు, ఎంఈసీ విభాగంలో ఏ. తరుణిశ్ 975 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత తెలిపారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన


ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో దాతలు, భక్తులు

గొల్లపల్లి: మండలంలోని భీమ్‌రాజ్‌పల్లిలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో పాటు ధ్వజస్తంభ శిఖర కలశ శ్రీ శివపంచాయతన, జంటనాగులు, నవగ్రహ, గ్రామ నభిశిల, బొడ్రాయి, శ్రీలక్ష్మీ భూలక్ష్మీ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. దిశతాదికా ప్రతిష్ఠాచార్య మర్తాగామవాస్తు జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర అత్తులూరి బాలశంకరశాస్త్రీ, వాస్తు జ్యోతిష్య పండితులు నాగులమల్యాల వీరచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోత్సవాల మధ్య, డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల మధ్య కన్నుల పండువగా సాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేసి బొడ్రాయి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో స్థలదాత చింతపంటి తిరుపతిరెడ్డి–శశికళ దంపతులు, విగ్రహాల దాతలు కందుకూరి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి–జమున దంపతులు, మాజీ జెడ్పీటీసీ కందుకూరి రమాదేవి కుటుంబ సభ్యులు, సాక్షి ఏడీవీటీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ కందుకూరి ఉషారాణి–శ్రీధర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.


పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేటలో ఆది పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బుధవారం పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.

**జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు**

హన్మాజీపేటలో శ్రీ ఆది పెద్దమ్మతల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దమ్మతల్లికి జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామోదర్, మాజీ ఉపసర్పంచ్ రాజనర్సయ్య పాల్గొన్నారు.

## భీమేశ్వరస్వామికి ఒడిబియ్యం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో భీమేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులు భీమేశ్వరస్వామికి ఒడిబియ్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# ఇంటింటికీ ఓటరు సమాచార స్లిప్పులు


మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి

కోరుట్ల: ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఓటరు సమాచార స్లిప్‌లు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి, కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతంలో ఓటింగ్ సమయంలో ఓటరు సమాచార స్లిప్పులు అందక ఓటర్లు మారినా.. పోలింగ్ స్టేషన్లు ఇతరత్రా సమాచారం సరిగా తెలియక ఓటు వేయడంతో ఇబ్బందిపడ్డారని గుర్తు చేశారు. ఈ సారి అలాంటి సమస్యలు లేకుండా ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు ప్రతీ ఇంటికి బీఎల్వోలు వెళ్లి ఓటరు సమాచార స్లిప్పులు అందిస్తారన్నారు. కోరుట్ల సెగ్మెంట్ పరిధిలో ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు మారినా వాటి వివరాలు లోకేషన్ రాజకీయ పార్టీల నాయకుల ప్రతినిధులు అందిస్తామన్నారు. సమావేశంలో కోరుట్ల తహశీల్దార్ కిషన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమన్నజాతర


భీమన్న జాతరలో గ్రామస్తుల పూజలు

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటలో బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భీమన్న జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు, వీడీసీ చైర్మన్ ఎండీ.మహబుబ్‌ఖాన్, ఎంపీటీసీ ఓస సత్తెమ్మ, మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సామ రవి, నాయకులు పాల్గొన్నారు.

**నేడు కాంగ్రెస్ బూత్ కమిటీల సమావేశం**

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉదయం 8 గంటలకు మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుంతం రాజం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణా రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


మోరపల్లిలో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఎంలు

జగిత్యాలరూరల్: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డీపీఎంలు మల్లేశం, విజయ భారతి అన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి, తాటిపల్లి, అర్బన్ మండలంలోని అంబారిపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వ్యవసాయాధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేయించి మిల్లులకు తరలించాలన్నారు. ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాలు పరిశీలిస్తూ కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు చేసిన రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్ చేసి వారికి నేరుగా ఖాతాలో డబ్బులు జమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వరప్రసాద్, ఏపీఎం గంగాధర్, ఏఈవో శ్రీనివాస్, నాగరాజు, సీసీలు గంగారాం, సాగర్ పాల్గొన్నారు.

## రైతు, ఎద్దు నాగలి విగ్రహాల ఆవిష్కరణ


విగ్రహాల ఆవిష్కరణలో రెడ్డి సంఘం నాయకులు

కథలాపూర్: మండలంలోని బొమ్మెనలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు, ఎద్దు నాగలి విగ్రహాలను బుధవారం సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. సభ్యులు సంఘం భవనం నుంచి విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి విగ్రహాలను ఆవిష్కరించారు. తాము చేసే పనులను ప్రోత్సహించినట్లుగా ఉండాలని గ్రామ కూడలి వద్ద రైతు, ఎద్దు నాగలి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు, సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ‘ఉపాధి’ కూలీ రూ.400కు పెంచుతాం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి
- ఉపాధి కూలీలను కోరిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి


లక్ష్మీదేవిపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

సారంగాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఉపాధిహామీ పథకం కూలీ రూ.400కు పెంచుతామని ఆ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి అటవీ ప్రాంతంలో ఉపాధి కూలీలకు వద్దకు వెళ్లి, వారితో మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని కాంగ్రెస్సే తీసుకువచ్చిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ఏటా ఈ పథకానికి నిధులు కుదిస్తూ వచ్చిందని ఆరోపించారు. కూలీలకు వేసవిలో ఇవ్వాల్సిన భత్యాన్ని పూర్తిగా నిలిపివేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూలీల పనిదినాలను 100 రోజుల నుంచి మరిన్ని రోజులు పెంచేలా పార్లమెంట్‌లో చట్ట సవరణ చేస్తానని తెలిపారు. రైతులకు ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఎన్నికల తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. నిజామాబాద్ ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీలు కోల జమున, మసర్తి రమేశ్, వింటో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొంపర్తి లక్ష్మి, కోండ్ర రాంచంద్రారెడ్డి, తోడేటి శేఖర్‌గౌడ్, పొంపర్తి రంజిత్, నోముల గోపాల్‌రెడ్డి, ఇమామ్, ఎండీ.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం నర్సింహుల పల్లె గ్రామానికి చెందిన సూద వినయ్ కుమార్ ఇటీవల సౌదీలో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. వినయ్‌కుమార్ గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని, బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని మృతుడి తల్లితండ్రులు సునంద, నారయణలను ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ రమేశ్ తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలి**

రాయికల్: కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణానికి చెందిన న్యాయవాది అల్లె పురుషోత్తం, సామాజిక సేవకుడు సాయికుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు యాచమనేని కిశోర్‌రావు, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు నాగరాజు, లింగంపల్లి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్‌రెడ్డి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

## పేదింటి అమ్మాయి వివాహానికి సాయం

మల్లాపూర్: పేదింటి అమ్మాయి వివాహానికి మానవత దృక్పథంతో మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్పందించి సాయం అందించారు. మండలంలోని ముత్యంపేటకి చెందిన పేదింటి అమ్మాయి భాగ్యలక్ష్మికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వివాహానికి కావాల్సిన సామగ్రిని బుధవారం అందజేశారు. భాగ్యలక్ష్మి వివాహానికి కావాల్సిన పుస్తే–మట్టెలు, స్టీల్ సామగ్రి, పెళ్లికి పట్టుచీర, 25 కిలోల బియ్యం, వంటసరుకులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చట్ల గణేశ్, అశోక్, నరేశ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బద్ది లింగన్న అనే వ్యక్తి నివాసం ఉండే గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో కుటుంబం నిరాశ్రయులైంది. బుధవారం సత్యసాయి అభయహస్తం వారు బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు, వంట సామగ్రితో పాటు, ఇతర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేశ్ పాల్గొన్నారు.